


www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

**అనుబంధ సంచిక**

ఆదివారం, 4 ఆగస్టు 2024 పేజీలు : 4

ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియ

# నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం పూర్తి చేయాలి

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు
- జిల్లా ఐడిఓసి నుంచి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా..

రాష్ట్రంలో క్రమబద్దీకరణ కోసం దరఖాస్తు చేసుకున్న ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం పూర్తి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఖమ్మం సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి, భూపాల్ పల్లి జిల్లా ఐడిఓసి నుంచి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాష్ట్ర పురపాలక శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దానకిశోర్ ముందస్తుగా ఎల్.ఆర్.ఎస్. పథకం కింద వచ్చిన దరఖాస్తులు, వాటి ప్రస్తుత స్థితిగతులు, ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియ పూర్తి చేసేందుకు నిర్దేశించుకున్న ప్రణాళిక మొదలగు వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ, ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల సంబంధించి అనుసరించాల్సిన విధానంపై ప్రభుత్వం సంబంధిత అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించి, న్యాయపరమైన దరఖాస్తుల రెగ్యులరేషన్ ప్రక్రియ మొదలుపెట్టాలని నిర్ణయించామని అన్నారు. ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల స్క్రూటినీ సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సపోర్ట్ సిస్టం అధికారులకు పూర్తి స్థాయిలో అందిస్తామని అన్నారు. 2020 నాటి ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులపై ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా, ప్రభుత్వానికి నష్టం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం తెలిపారు.

■ ఖమ్మం /తల్లాడ (అక్షరంన్యూస్)

2లో..

# ఆదాయం మిన్నా సౌకర్యాలు సున్నా..!




2లో..

- కేంద్రం కరుణించేనా..?
- మానుకోట కల నెరవేరేనా..?
- యువతకు ఉపాధి దొరికేనా..?
- నిర్లక్ష్యంకు గురి అవుతున్న రైల్వే ప్రాజెక్టులు..

ఆర్వోఆర్ ముసాయిదా బిల్లుపై ఆగస్టు 23 వరకు

# అభిప్రాయాల సమర్పణ

- సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్
- పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు
- పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యల పై జిల్లా కలెక్టర్లు ,అదనపు కలెక్టర్లు తహసిల్దారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీసీఎల్ఏ కమిషనర్



**పెద్దపల్లి, ప్రతినిధి అక్షరం న్యూస్:** భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశ పెట్టనున్న నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లు పై అభిప్రాయాలను ఆగస్టు 23 వరకు సమర్పించాలని సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ తెలిపారు. శనివారం సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి రాజన్న సిరిసిల్ల , జగిత్యాల ,జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్ , పెద్దపల్లి ఆసిఫాబాద్ నారాయణపేట, ములుగు, ఆదిలాబాద్ ,జనగామ నిర్మల్ ,నిజామాబాద్ జిల్లాల కలెక్టర్లతో పెండింగ్ భూ సమస్యల పరిష్కారం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకున్న చర్యల పై జిల్లాల వారీగా అడిగి తెలుసుకున్నారు. రికార్డులు పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారణ చేసిన తర్వాత సంబంధిత దరఖాస్తుల ఆన్ లైన్ లో అప్ డేట్ చేసి పరిష్కరించాలని అన్నారు. సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్న పెండింగ్ భూ సమస్యల

మిగతా2 లో..

# గోరంటాలలో పెద్దపులి సంచారం..

భయాందోళనలో స్థానికులు

**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/ (అక్షరం న్యూస్):** గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామ శివారులో పెద్దపులి సంచారం కలకలం రేపుతోంది.పులి తిరుగుతుండడంతో సమీప గ్రామాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. కాగా,శుక్రవారం రోజున అర్ధరాత్రి కొమిరిశెట్టి చంద్రం రైతు యొక్క పొలంవద్ద పులిరెండు ఆవు,మీద దాడి చేసి చంపేసింది.గుర్తించిన గ్రామస్తులు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని పులి పాద ముద్రలను పరిశీలించారు.పులి సంచరిస్తున్న నేపథ్యంలో ప్రజలు,రైతులు అప్రమత్తంగా ఉండాలని.అధికారులు సూచించారు.వీలైనంత తొందరగా పులిని పట్టుకుంటామని వారు తెలిపారు.





# ఏసీబీ వలలో ఎమ్మార్వోతో పాటు మరో ముగ్గురు



**కాల్వ శ్రీరాంపూర్,పెద్దపల్లి జిల్లా, అక్షరం న్యూస్:** మండలంలో శనివారం రోజున ఎమ్మార్వో జాహిద్ భాష ఆయన బినామీలు అయినటువంటి దాసరి విష్ణు డ్రైవర్ అంజద్ కాడం తిరుపతి అను రైతు వద్ద 10,000 లంచం తీసుకుంటుండగా పట్టుకోవడం జరిగింది. వివరాల్లోకి వెళితే మందమర్రి గ్రామానికి చెందిన గార్డెన్ తిరుపతి అను వ్యక్తికి కాల్వ శ్రీరాంపూర్ మండలం పందిళ్ళ శివారులో 645 లో 0.28 గుంటలు ఉండగా 15 సంవత్సరాల క్రితం

మిగతా2 లో..

# ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం పూర్తి చేయాలి






(మొదటి పేజీ తరువాయి)

ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియ ద్వారా ఎక్కడ ప్రభుత్వ భూమికి నష్టం కలగవద్దని, అదే విధంగా నీటి వనరులు, కాలువలు చెరువుల ఆక్రమణలకు పాల్పడవద్దని అధికారులకు సూచించారు. ఎల్.ఆర్.ఎస్. సంబంధించి దాదాపు 20 లక్షలకు పైగా దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వీటి స్క్రూటినీ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ చూపించి సకాలంలో పూర్తి చేయాలని, దీనికి సంబంధించి అవసరమైన సహాయ సహకారాలు రాష్ట్ర స్థాయి నుంచి అందించడం జరుగుతుందని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఎల్.ఆర్.ఎస్. 2020 క్రింద 25 లక్షల 70 వేల 708 దరఖాస్తులు వచ్చాయని, వీటిలో ఇప్పటి వరకు 4 లక్షల 28 వేల 832 దరఖాస్తుల స్క్రూటినీ చేసి 60 వేల 213 దరఖాస్తులను ఆమోదించి, సదరు భూముల క్రమబద్ధీకరణ చేశామని అన్నారు. ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న దాదాపు 20 లక్షలకు పైగా ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల స్క్రూటినీ ప్రారంభించాలని, 4 దశలలో ఎల్.ఆర్.ఎస్. స్క్రూటిని ఉంటుందని మంత్రి తెలిపారు. ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల స్క్రూటినీ కోసం జిల్లా కలెక్టర్లు వారి పరిధిలోని ప్రతి గ్రామానికి, మున్సిపాలిటీకి రెవెన్యూ ఇన్స్పెక్టర్, నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ వివరాలు సమర్పించాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను ముందుగా సిజిజి (సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్) ద్వారా ఆన్ లైన్ లో ఫిల్టర్ చేసి, ధరణి ప్రొహిబిటెడ్ జాబితాలోని ఆస్తుల సర్వే నెంబర్ లతో చెక్ చేసి 2 లక్షల 5 వేల 562 దరఖాస్తులను గుర్తించి, సదరు దరఖాస్తుదారులకు సమాచారం అందించడం జరిగిందని మంత్రి తెలిపారు. మిగిలిన ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను సంబంధిత అధికారులకు స్క్రూటినీ కోసం పంపామని పేర్కొన్నారు. ఎల్.ఆర్.ఎస్. మొదటి దశలో సర్వే నెంబర్ వారీగా సంబంధిత రెవెన్యూ గ్రామం/మున్సిపాలిటీ లలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లతో ఏర్పాటు చేసిన బృందానికి దరఖాస్తులు చేరుతాయని అన్నారు. ఈ బృందం క్షేత్రస్థాయి పరిశీలన చేసి జిపిఎస్ ద్వారా సదరు భూమి కోఆర్డినేట్స్ పక్కాగా నమోదు చేస్తారని, అదే సమయంలో ఈ భూములు నీటి వనరుల బఫర్ జోన్, నాలా, చెరువులు, హెరిటేజ్ బిల్డింగ్, డిఫెన్స్ ల్యాండ్ పరిధిలోవి కావని ధ్రువీకరించాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల ధ్రువీకరణ కోసం ఆగస్టు మొదటి వారం నుంచి ప్రత్యేక డ్రైవ్ చేపట్టి రాబోయే 3 నెలల వ్యవధిలో ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని, ఈ బృందాలు ఫీల్డ్ వెరిఫికేషన్ సకాలంలో చేసే విధంగా జిల్లా కలెక్టర్లు పర్యవేక్షించాలని మంత్రి ఆదేశించారు. ఎల్.ఆర్.ఎస్. రెండవ దశలో సదరు దరఖాస్తులు స్థానిక సంస్థల నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా, రోడ్డు వెడల్పు ఓపెన్ స్పేస్ మొదలగు నిబంధనలు లేఔట్ లో పాటించారా అనే అంశాన్ని పరిశీలించి టౌన్ ప్లానింగ్ అధికారి ఆమోదిస్తారని, వెంటనే ఎల్.ఆర్.ఎస్. సంబంధించిన ఫీజు జనరేట్ అవుతుందని దీనిని దరఖాస్తుదారులకు తెలియజేయాలని, ఎల్.ఆర్.ఎస్. ఫీజు చెల్లించిన తర్వాత మూడో దశకు దరఖాస్తులు వెళ్తాయని అన్నారు. ఎల్.ఆర్.ఎస్. రెండవ దశ పూర్తి చేసిన దరఖాస్తులలో నుంచి 1% దరఖాస్తులను యాదృచ్ఛికంగా డిప్యూటీ తహసిల్దార్ కి పంపి క్రాస్ చెక్ చేయాలని, ఈ ప్రక్రియ పక్కాగా జరిగే విధంగా జిల్లా కలెక్టర్లు పర్యవేక్షించాలని మంత్రి సూచించారు. మూడవ దశలో ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, హైదరాబాద్ జిహెచ్ఎంసి, హెచ్ఎండిఏ పరిధిలోని సిటీ ప్లానర్స్ డైరెక్టర్స్ పరిశీలించి ధ్రువీకరిస్తారని, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలోని గ్రామపంచాయతీలలోని దరఖాస్తులను సైతం అదనపు కలెక్టర్ ధ్రువీకరిస్తారని, అదనపు కలెక్టర్ ధ్రువీకరణతో ఎల్.ఆర్.ఎస్. ప్రోసీడింగ్లు జారీ అవుతాయని మంత్రి తెలిపారు. ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల ఫీల్డ్ లెవెల్ వెరిఫికేషన్ సజావుగా నిర్వహించేందుకు బృందాలకు అవసరమైన శిక్షణ అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టరేట్, మున్సిపాలిటీ, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయాల్లో ఎల్.ఆర్.ఎస్. సహాయక కేంద్రాలను ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. ఎల్.ఆర్.ఎస్. సంబంధించి జిల్లా, మండల, మున్సిపల్ స్థాయిల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి దరఖాస్తుదారులకు ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియను వివరించాలని, ఎల్.ఆర్.ఎస్. కింద ఉన్న దరఖాస్తులను మార్చి, 2025 నాటికి పూర్తి స్థాయిలో పరిష్కరించాలని ఆ దిశగా అధికారులు పనిచేయాలని మంత్రి ఆదేశించారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రభుత్వ నియమ నిబంధనలు, మార్గదర్శకాల మేరకు ఎల్. ఆర్. ఎస్. ప్రక్రియ సూచించి సమయంలోగా పూర్తి చేయుటకు ప్రణాళికాబద్ధంగా కార్యాచరణ చేయనున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్డీవో సన్యాసయ్య, డిపిఓ హరికిషన్, మున్సిపల్ కమిషనర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బలమైన కార్మిక వర్గ పోరాటాల ద్వారానే శ్రామిక రాజ్య స్థాపన

**- పెట్టుబడిదారీ దోపిడి వ్యవస్థకు ఆజ్యం పోస్తున్న మోదీ ప్రభుత్వం.**
**- ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి.యం. నర్సింహ.**
**- ఘనంగా ప్రారంభమైన ఏఐటీయూసీ ఉమ్మడి జిల్లాల కార్మిక చైతన్య శిక్షణ తరగతులు.**




**నాగర్ కర్నూల్ ఆగష్టు3( అక్షరం న్యూస్):** బలమైన కార్మిక వర్గ పోరాటాల ద్వారానే శ్రామిక రాజ్య స్థాపన సాధ్యమవుతుందని రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ అన్నారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సింగల్ విండో మినీ ఫంక్షన్ హాల్ ఏఐటియుసి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా రాజకీయ, ఆర్థిక, సామాజిక, కార్మిక చట్టాలపై కార్మిక చైతన్య శిక్షణ తరగతులు ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎం.డి.యూసుఫ్ ఏఐటీయూసీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏఐటియూసి శిక్షణ తరగతుల ప్రారంభ సభలో ఎం.నరసింహ మాట్లాడుతూ:- బ్రిటిష్ కాలం నుండే కార్మిక సంఘాలు నెలకొల్పి కార్మికుల హక్కుల సాధనకై దేశ కార్మిక వర్గం అశేష త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను నేటి మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్ పేరుతో 44 కార్మిక చట్టాలను రద్దు చేసిందని ఆరోపించారు. మోడీ ప్రభుత్వం కార్మిక వర్గ సంక్షేమాన్ని విధ్వంసం చేస్తూ పెట్టుబడిదారి దోపిడి వ్యవస్థను మరింత పెంచేందుకు నయా ఉదారవాద విధానాలకు ఆజ్యాం పోస్తుందని విమర్శించారు. దేశంలో ప్రభుత్వ రంగాలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ బహుళ జాతి గుత్త దళారి పెట్టుబడిదారులకు అప్పనంగా అప్ప చెప్పేందుకు ప్రైవేటుపరానికి ఎర్ర తివాచీలు పరిచిందని ఆరోపించారు.కోటానుకోట్ల అసంఘటిత రంగ కార్మిక వర్గం కనీస వేతనాలకు నోచుకోక వెట్టిచాకిరికి గురవుతున్నారని అన్నారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన పాలకులు అమలు చేయడం లేదని దీని ఫలితంగా కాంట్రాక్టర్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు శ్రమ దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎం.డి.యూసుఫ్ కార్మిక వర్గ చరిత్ర అనే అంశంపై మాట్లాడుతూ :- దేశ కార్మిక వర్గ పోరాటాల ఫలితంగానే 8 గంటల పని విధానం కార్మికుల సంక్షేమ పిఎఫ్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత లాంటి చట్టాలు రూపకల్పన జరిగాయని యావత్ కార్మిక వర్గ చరిత్ర పుటలు మొత్తం త్యాగాలతో నిర్మితమైనవి అని కార్మిక వర్గమే లేకపోతే దేశ సంపద సృష్టి ఆగిపోతుందని అన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఏం.బాల నరసింహ మాట్లాడుతూ:- సంఘటిత సంఘటిత రంగ కార్మికులు అనునిత్యం రాజకీయ ఆర్థిక సామాజిక అంశాలను అధ్యయనం చేయాలని అన్నారు. సమాజ నడవడికకు శ్రామికులే ఇరుసులని అన్నారు. నేటి రాజకీయ పార్టీలకు కార్మిక వర్గ దృక్పథం కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే ఉపయోగిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు తప్పేట కిరణ్ కుమార్,కార్యదర్శి మారేడు శివశంకర్, గద్వాల జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు, వనపర్తి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీరాములు, మాసన్న, మహబూబ్ నగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పి.సురేష్, నారాయణపేట జిల్లా అధ్యక్షులు సిహెచ్ కొండన్న, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హెచ్.ఆనంద్ జి, కేశవులు గౌడ్,వివిధ రంగాల కార్మిక నేతలు టి.శ్రీహరి,పి.వెంకటేష్,బాలపీరు,శ్రీనివాసులు,జి.రవేష్,రాము, జే.నరసింహ, బి.చెన్నయ్య, లక్ష్మి పతి, గోపాల్ వాసు,యం.రఘు, గోపిచారి, రంగయ్య, మహేష్, పద్మ, వెంకటమ్మ,విజయలక్ష్మి,సుజాత మన్నెమ్మ, చంద్రమ్మ, పద్మ, అలివేల, లక్ష్మమ్మ, నాగలక్ష్మి,భార్గవి తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో ఎమ్మార్వో తో పాటు మరో ముగ్గురు

(మొదటి పేజీ తరువాయి)

ఆయన తండ్రి విక్రయించగా దానిని మోటేషన్ చేయడానికి 50,000 లంచం తీసుకొని పనిచేస్తానని చెప్పి పనిచేయకపోగా రెండు సంవత్సరాల నుండి మండల ఆఫీస్ చుట్టూ తిరుగుతున్నానని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కు కలెక్టర్ సంబంధిత ఎమ్మార్వో ను మందలించి పనిని పూర్తి చేయాల్సిందిగా తెలపడంతో మోటేషన్ చేయడం జరిగింది.సంబంధిత రైతు బ్యాంకులో లోను తీసుకుందామని రాగ పదివేల రూపాయలు లంచం ఇస్తేనే మాన్యువల్ మోటేషన్ పేపర్లు ఇస్తాను అని చెప్పగా సంబంధిత రైతును చిన్నరాత్ పల్లి వీఆర్ఏ అయినటువంటి దాసరి మల్లేశం కుమారుడు గత కొన్ని సంవత్సరాల కాలంలో ప్రైవేటు వ్యక్తిగా ఎమ్మార్వో ఆఫీస్ లో నిధులు నిర్వహిస్తున్నాడని గమనించిన రైతు ఏసీబీ అధికారులను గత మూడు రోజుల క్రితం ఆశ్రయించగా వారి ప్రొసీజర్ ప్రకారం శనివారం ఉదయం 12 గంటల సమయంలో 10000 ముగ్గురిని పట్టుకోవడం జరిగిందని ఏసీబీ అధికారి తెలపడం జరిగింది. ఏసీబీ.డి, ఎస్.పి అధికారి రమణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్వోఆర్ ముసాయిదా బిల్లుపై ఆగస్టు 23 వరకు అభిప్రాయాల సమర్పణ

(మొదటి పేజీ తరువాయి)

పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లును రూపొందించి ప్రజలకు అందుబాటులో పెట్టిందని అన్నారు . నూతన చట్టం ముసాయిదా క్రింద సెక్షన్ 4 ప్రకారం క్రొత్త ఆర్వోర్ రికార్డ్ రూపకల్పన, అందుబాటులో ఉన్న రికార్డ్ సవరణకు అవకాశం ఉందని, గత చట్టం కింద నిలిచిపోయిన సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారానికి సెక్షన్ 6 వెసులుబాటు కల్పించిందని, సిసిఎల్ఏ వెబ్ సైట్ నందు ముసాయిదా బిల్లు అందుబాటులో ఉందని అన్నారు. ఆర్వోఆర్ ముసాయిదా బిల్లు పై ప్రజలు తమ సలహాలు సందేహాలు, అభిప్రాయాలను సిసిఎల్ఏ వెబ్ సైట్ www.ccla.telangana.gov.in ద్వారా లేదా ror-rev@telangana.gov.in మెయిల్ ద్వారా ఆగస్టు 23 వరకు తెలియజేయాలని ఆయన తెలిపారు.

రాష్ట్రంలోని అదనపు కలెక్టర్లు, రెవెన్యూ డివిజన్ అధికారులు నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లును పరిశీలించి, క్షేత్రస్థాయిలో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి అవసరమైన సలహాలు సూచనలు సకాలంలో అందజేయాలని సీసీఎల్ఏ కమిషనర్ సూచించారు. ప్రజల నుండి వచ్చిన సూచనలు సలహాలు మేరకు కొత్త చట్టాన్ని ప్రభుత్వం రూపొందిస్తుందని సీసీఎల్ఏ కమిషనర్ తెలిపారు. నూతన ఆర్వోఆర్ చట్టం అమలులోకి వచ్చే లోపు పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించాలని, మరో 3 వారాల వ్యవధిలో పూర్తి స్థాయిలో ధరణి దరఖాస్తులు పరిష్కారమయ్యే విధంగా అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని ఆయన ఆదేశించారు. ధరణి ద్వారా వచ్చిన దరఖాస్తులను తిరస్కరించే పక్షంలో తప్పనిసరిగా కారణాలను తెలియజేయాలని సీసీఎల్ఏ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రెవెన్యూ డివిజన్ అధికారులు, బి.గంగయ్య, వి.హనుమా నాయక్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదాయం మిన్నా సౌకర్యాలు సున్నా..!

**మహబూబాబాద్ /గార్ల /ఆగష్టు3/అక్షరం న్యూస్:** ఢిల్లీ, హైదరాబాద్, చైన్నై, భువనేశ్వర్ వంటి ప్రధాన నగరాలకు విస్తరించిన రైలు మార్గం నేషనల్ హైవే 365 వెళ్తున్న గిరిజన పార్లమెంట్ కేంద్రం, జిల్లా ప్రధాన పట్టణం అయిన మహబూబాబాద్ లో రైల్వే ప్రాజెక్టులు తీసుకుని రావడంలో ప్రజా ప్రతినిధులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారు అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఢిల్లీ, చైన్నై, విశాఖపట్నం వెళ్లాలంటే అటు ఖమ్మం గాని, ఇటు వరంగల్ వెళ్లే పరిస్థితి నెలకొంది. మహబూబాబాద్ మీదుగా అనేక రైళ్లు వెళ్తున్న ఒక్క నిమిషం హాల్టింగ్ లేక వేలాది జేబులకు చిల్లులు పడటమే కాక గంటల కొద్దీ సమయం వృధా అవుతుంది. జిల్లా కేంద్రం అయినా మహబూబాబాద్ లో పలు రైళ్ల హాల్టింగ్ కావాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నప్పటికి పట్టించుకునే పాపాన పోలేదని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. మహబూబాబాద్ లో ప్రతి సంవత్సరం 22 కోట్లకు పైగా ఆదాయం వస్తున్నా గాని ఏ క్లాస్ స్టేషన్ గా రైల్వే అధికారులు గుర్తించడం లేదు. ఏ క్లాస్ స్టేషన్ గా గుర్తిస్తే అనేక సదుపాయాలతో పాటుగా అన్ని ఎక్స్ ప్రెస్ రైళ్ల హాల్టింగ్ ఉండే అవకాశం ఉంటుంది. మహబూబాబాద్ పరిసర ప్రాంతాలలో విస్తారమైన ప్రభుత్వ భూమి ఉంది, అటువంటి ప్రదేశంలో పి ఓ హెచ్ కానీ మేము కార్ షెడ్ (అటు హైదరాబాద్ కానీ ఇటు రాజమండ్రిలో మాత్రమే మేము కార్ షెడ్ ఉంది ) కానీ ఏర్పాటు చేస్తే ఇక్కడి యువతకు ఉపాధి ఏర్పాటు చేయడంతో పాటు కాజీపేట నుండి మణుగూరు, సత్తుపల్లి, మఠంపల్లి, కొండపల్లి మధ్య ఉన్న పట్టణంలో రైల్వే ప్రాజెక్టు ఏర్పాటు చేస్తే రైల్వేకు వ్యయ భారం తగ్గుతుంది, యువతకు ఉపాధి దొరుకుతుంది, అని రైల్వే వర్గాలు సైతం అభిప్రాయం పడుతున్నాయని మహబూబాబాద్ పట్టణంలో మరో ఆర్ ఓ బి మంజూరు అయినా నిర్మాణం మొదలు కాలేదు,ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే తుతూ మంత్రం హామీలు ఇస్తారు తరువాత ఎవరు పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. ఇకనైనా గిరిజన ప్రాంతం అయిన మహబూబాబాద్ లో రైల్వే ప్రాజెక్టులపైన శ్రద్ద వహించాలని ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

## ట్రాఫిక్‌పై పోలీసుల నజర్



**కామారెడ్డిజిల్లా/ఎల్లారెడ్డి /ఆగస్టు3/ అక్షరంన్యూస్:** పట్టణములో రోడ్డు వెడల్పు చే సి రోడ్డు మధ్యలో డివైడర్ నిర్మాణంచేపట్టి వాహణదారుల కొరకు ఇన్ కమింగ్ ఔట్ గో యింగ్ సౌకర్యం కల్పించినా వాహనదారు లు ఇష్టానుసారం వాహనాలను నడిపిస్తూ ప్రమాదాలకు కారకులౌతున్నారు.దీనిని దృ ష్టిలో పెట్టుకొని పట్టణ పోలీసులు ఇక పై రో డ్డు నియమ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని పట్టణంలో హెచ్చరిక బో ర్డులను ఏర్పాటు చేశారు

## కేకే రెడ్డి పాఠశాల విద్యార్థి ప్రాంతీయ క్రీడా పాఠశాలకు ఎంపిక

**నాగర్ కర్నూల్ జిల్లా/తెల్కపల్లి ఆగస్టు 3(అక్షరం న్యూస్ ):** మండల కేంద్రం లోని కే కే రెడ్డి పాఠశాల నాల్గొ వ విద్యార్థి బారిగారి నవ్య శ్రీ తెలంగాణ ప్రాంతీయ క్రీడల పాఠశాలకు ఎంపికైనట్లు పాఠశాల అడ్వైజర్ డాక్టర్ కే రఘురాం రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు అదేవిదంగా పాఠశాల పూర్వ విద్యార్థులు ముగ్గురు ఎస్ శరత్ రెడ్డి సి.క్రాంతి కుమార్ రెడ్డి. యం.సాహితి లు వివిధ శాఖలో ఎఇఇ లు ఎంపికనట్లు ఆయన తెలిపారు.వారిని ఆయనతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు యాజమాన్యం అభినందిచారు.




## ఆదివాసి పోరాట యోధుడు సున్నం రాజయ్య పోరాట స్ఫూర్తితో ఆదివాసి హక్కులు రక్షించుకోవాలి

**- ఆదివాసి సంఘాల ఐక్యవేదిక (జే ఏ సీ) భద్రాచలం**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఆగస్టు 3 /అక్షరం న్యూస్ :** ఆదివాసి పోరాట యోధుడు, ఆదివాసి ముద్దుబిడ్డ, భద్రాచలం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కామ్రేడ్ సున్నం రాజయ్య 4వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ సెంటర్లోని ఉన్న వారి స్థూపానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన ఆదివాసీ సంఘాల( జేఏసీ )నాయకులు. ఈ సందర్భంగా ఆదివాసి సీనియర్ నాయకులు పూనెం వీరభద్రం మాట్లాడుతూ సున్నం రాజయ్య విద్యార్థి దశలోనే గిరిజన ప్రాంతంలో జరుగుతున్నటువంటి అన్యాయాలు, అక్రమాలపై అధికారులపై మిలిటెంట్ పోరాటాలు చేశారని, భద్రాచలం మాజీ శాసన సభ్యులు ముర్ల యర్రయ్యరెడ్డి మరియు కుంజా బొజ్జి గార్ల వారసత్వాన్ని కొనసాగించే విధంగా తన చివరి శ్వాస వరకు పేద ప్రజలు,ఆదివాసుల కోసం పోరాడారని గుర్తు చేశారు. అదేవిధంగా తునికాకు బోనస్ మరియు అధిక ధర చెల్లించాలని, పోలవరం నిర్వాసితుల తరపున పోరాటాలు చేసి, నిర్వాసితులను సంఘటితం పరచడం కోసం వేల కిలోమీటర్లు నడిచి పాదయాత్ర చేసిన ఘనత రాజయ్య కి అని అన్నారు. అదేవిధంగా ఏజన్సీ ప్రాంతంలోని నివసిస్తున్న ఆదివాసి ప్రజానికానికి అండగా వారి హక్కుల రక్షణ కోసం మరియు అమలు కోసం ప్రజా పోరాటాలు చేస్తూనే , అసెంబ్లీలో సైతం గలం వినిపించిన వ్యక్తి సున్నం రాజయ్య అని కొనియాడారు. వారి ఉద్యమ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని నేటి ఆదివాసి యువత ఆదివాసుల ఆదివాసుల ఉనికి మరియు అస్తిత్వం కోసం పోరాడాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆదివాసి సమితి( బి ఎ ఎస్) అధ్యక్షులు పూనెం కృష్ణదొర, ప్రధాన కార్యదర్శి మరియు సీనియర్ అడ్వకేట్ పాయం రవివర్మ, కొండరెడ్ల సంఘం వ్యవస్థాపక గౌరవ అధ్యక్షులు ముర్ల రమేష్ దొర, నాయకపోడు సేవా సంఘం సీనియర్ రాష్ట్ర నాయకులు జగ్గాపుల్లయ్య, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం పట్టణ అధ్యక్షులు కుంజా శ్రీను, ఆదివాసి యువ నాయకులు ఇరప శ్రీను మరియు ఆదివాసి నాయకులు పాల్గొన్నారు.

## శనేశ్వర స్వామికి అభిషేక పూజలు, పరమశివునికి రుద్రాభిషేక పూజలు



**నాగర్ కర్నూల్ ఆగష్టు 3(అక్షరం న్యూస్):** బిజినెపల్లి మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో అషాడమాసం కృష్ణపక్షం చతుర్దశి అమావాస్య శనివారం శ్రీసార్ధాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా తిల అభిషేకాలు పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధానఅర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ శనివారం నాడు భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేకంగా తిలతల అభిషేక పూజలు చేశారన్నారు. రేపు అమావాస్య తిథి ఉన్నందున భక్తులు స్వామివారిని విశేషంగా కొలవాలని,శనివారం అశాడ ప్రదోషకాలం సాయంత్రం వేళలో అమావాస్య స్థితి ఉండడంతో బ్రహ్మ సూత్రం గల పరమ శివుని దర్శనం చేయడం పుణ్యఫలితమని అన్నారు.నేడు ఆదివారం ఆషాడ మాస అమావాస్య తిథి మరియు పుష్యమి నక్షత్రం శనేశ్వర స్వామి వారి జన్మనక్షత్రమని, ప్రదోషకాలంలో శ్రావణమాసం మొదలవుతుందన్నారు.శనేశ్వర స్వామివారికి పూజించిన విశేష ఫలితం ఉంటుందని అన్నారు. భక్తుల శనిగ్రహ జన్మరిత్యా గోచార రీత్యా ఉన్న గ్రహదోష పరిహారానికి, శాంతి కొరకు శనేశ్వర స్వామినీ నువ్వులనూనె, జిల్లేడుపూలు,జమ్మి,జిల్లేడు ఆకులతో ఈరోజు స్వామి వారిని పూజించారని అన్నారు.అనంతరం బ్రహ్మ సూత్రం గల పరమశివునికి ఈరోజు భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు ప్రత్యేకంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు.గణపతి,నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వి.గోపాలరావు, ఆలయకమిటీసభ్యులు, వీరశేకర్,ప్రభాకర్, పుల్లయ్య,ఆలయ ఆర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్,జయంత్, సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు,మహిళలు, అధిక సంఖ్యలోపాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ, డ్రగ్స్, గంజాయి నివారణలో యువత భాగస్వాములు కావాలి

**- నార్కోటిక్స్ సీఐ కృష్ణ మూర్తి**





**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -03(అక్షరం న్యూస్ ):** మత్తు పదార్థాల వినియోగం వలన విద్యార్థులు భవిష్యత్తు అంధకారం అవుతుంది అని, కావున మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ, డ్రగ్స్, గంజాయి నివారణలో యువత భాగస్వాములు కావాలని నార్కోటిక్స్ సీఐ కృష్ణ మూర్తి అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రం లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆదర్శ పాఠశాల, విద్యార్థిని విద్యార్థులతో స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల లలో స్థానిక ఎస్ ఐ గణేష్ ఆధ్వర్యంలో ఏర్పటు చేసిన గంజాయి, మత్తుపదార్థాల నియంత్రణ పై ఏర్పటు చేసిన అవగాహనా సదస్సు కు హాజరయ్యారు. సుమారు 250మంది విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని గంజాయి లాంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.మత్తు పదార్థాలైన గంజాయి కోకయిన్ హెరాయిన్ లాంటి మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలను వివరించారు,
చుట్టుపక్కల గాని మీ గ్రామంలో కానీ ఎవరైన గంజాయి లేదా మత్తు పదార్థాల విక్రయాలు, రవాణా, వినియోగం లాంటి చర్యలకు పాల్పడినట్లుగా గమనిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు, సమాచారం అంధించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని, కావున గంజాయి రహిత ప్రాంతంగా గుర్తింపబడటంలో ప్రతి ఒక్కరు ముందుకు రావాలని అన్నారు.. అనంతరం ఎస్ ఐ గణేష్ మాట్లాడుతూ యువత పైనే దేశ బావిష్యత్తు ఆధారపడి ఉందని ఆయన అన్నారు. మత్తు పదార్థాలకు బానిస కాకుండా మంచిగా చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు గంజాయి కొకైన్ , హెరాయిన్ , నల్ల మందు వంటి ఇతర వాటిని స్వీకరిస్తే కలిగే అనర్ధాలు పై అవగాహన కల్పించి విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు డ్రగ్స్, మత్తు పదార్థాలు, గంజాయి గురించిన సమాచారం తెలిస్తే స్థానిక పోలీసులకు గాని, డయల్ -100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఉదయ్ కుమార్, ఉపాధ్యాయులు. విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జన్మనిచ్చిన ప్రతి తల్లి పుట్టిన ప్రతి శిశువుకు తప్పనిసరిగా తల్లిపాలు ఇవ్వాలి

**- రొమ్ము,గర్భస్థ క్యాన్సర్ నివారణకు తల్లిపాలు దోహద పడతాయి**

**- శిశువులకు ప్రాణాంతక వ్యాధి నిరోధక టీకాలు ఉచితం**



**నాగర్ కర్నూల్ ఆగష్టు 3(అక్షరం న్యూస్):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా తల్లిపాల వారోత్సవాలను ఈనెల 1 నుండి 7 వరకు నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా బిజినపల్లి మండల పరిధిలో శనివారం మంగనూరు గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో బాలింతలు గర్భవతులు మహిళలకు ప్రత్యేకంగా తల్లిపాల వారోత్సవాలపై ఆరోగ్య అవగాహన ప్రత్యేకంగా ప్రోగ్రాం అధికారి స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ ఏ.శ్రీనివాసులు కల్పించారు. ఆయన మాట్లాడుతూ తల్లిపాల విశిష్టత ఇవ్వాల్సిన సందర్భాలు, తల్లి పాటించవలసిన శుభ్రతలపై ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు అంగన్వాడి కార్యకర్తలు తరచుగా బాలింతలకు గర్భవతులకు అవగాహన కల్పించాలని సూచించారు.జిల్లా టీకాల అధికారి డాక్టర్ కె రవికుమార్ నాయక్ పుట్టిన ప్రతి చిన్నారికి వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా ఇప్పించాలని, ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిన మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ప్రాణాంతక వ్యాధినిరోధక టీకాలు ప్రభుత్వం ఉచితంగా శిశువులకు,చిన్నారులకు ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు.కౌమారదశ ఉన్న పిల్లలకు టీకాలు. ఇప్పించడంలో నిర్లక్ష్యం వద్దని,ప్రతి చిన్నారికి ఉచితంగా ప్రాణాంతక వ్యాధులు వ్యాధుల నిరోధక టీకాలు అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలలో ఇస్తున్నట్లు బాలింతలకు తల్లిదండ్రులకు తెలిపారు.అసంక్రమిత ప్రోగ్రాం అధికారి డాక్టర్ కృష్ణమోహన్ అధిక ఓత్తిడి, డయాబెటిక్ రోగుల పట్ల ఆరోగ్య విషయంలో పలు జాగ్రత్తలు సూచించాలని అన్నారు.ఈకార్యక్రమంలో అట్టపల్లి ఆరోగ్య పర్యవేక్షకులు శశికళ,బాలమ ని,మంగనూరు వైద్య ఆరోగ్య సిబ్బంది టి. యాద గిరి,జ్యోతి అంగన్వాడి సిబ్బంది సుగుణ,మమత,ఆశా కార్యకర్తలు,బాలింతలు, గర్భవతులు,చిన్నారులు పాల్గొన్నారు.

# పచ్చదనం కార్యక్రమంలో అందరూ పాల్గొనేలా చర్యలు తీసుకోవాలి

**- ఎంపీడీవో**



**ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 03(అక్షర న్యూస్) :** శనివారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయములో మండలం పరిషత్ అభివృద్ధి అధికారి, జి తిరుపతి ప్రత్యక్షతతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా తేది :05.08.2024 రోజు నుండి 09.08.2024 వరకు గ్రామములో జరగబోయే స్వచ్ఛదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామములో పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక అధికారి అధ్యక్షతన గ్రామ స్థాయి అధికారులను, గ్రామ యూత్ ను ప్రతి కార్యక్రమంలో పాల్గొనే విధంగా చూసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎవరు అయిన విధుల పట్ల నిర్లక్ష్యం వహించి నట్లు నా దృష్టికి వస్తే నియమ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోబడతాయని అన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బి యాకన్నా. డీ టి అనిల్ కుమార్, యం. డి షబ్బీర్ పాష, యం.పి. ఓ సహబెజ్ ఖాన్,ప్రభుత్వ వైద్యులు ఓదెల ,గ్రామ ప్రత్యేక అధికారులు, లతా మంగేశ్వరి ఏపీఎం పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రిని సందర్శించిన జిల్లా అధికారులు





**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, అగస్ట్ - 03 (అక్షరం న్యూస్):** రాజన్న జిల్లా వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రి నీజిల్లా సూపరిండెంట్ పెంచలయ్య మరియు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి వసంత్ కుమార్ ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న సేవల గురించి తెలుసుకున్నారు. అలాగే జిల్లా సూపరిండెంట్ అయిన పెంచలయ్య పలు విభాగాలను సందర్శించి సిబ్బందికి తగిన సూచనలు తెలియజేశారు. అదేవిధంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారైన వసంత్ కుమార్ ఆసుపత్రిలో ఉన్న పాలేటివ్ కేర్ మరియు డిస్టిక్ ఎర్లీ ఇంటర్వెన్షన్స్ సెంటర్ సందర్శించి రోగులకు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా అధికారులకు ఆస్పత్రి ఇంచార్జ్ సూపరిండెంట్ డాక్టర్ సంతోష్ చారి పూల మొక్క ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుభాషిని, డాక్టర్ తిరుపతి, డాక్టర్ వెంకటరమణ, కార్యనిర్వాహక అధికారి నాగభూషణం, ఆఫీస్ సూపర్ ఇండెంట్ నాగరాజు మరియు ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీరణపై ధర్మాసనం తీర్పు ముఖ్య గట్టమవుతుంది

**- న్యాయవాది బొడ్డు ప్రశాంత్**



**రాజన్న సిరిసిల్ల/ వేములవాడ, ఆగస్టు - 03 (అక్షరం న్యూస్):** ఎస్సిల్లో ప్రతి వెనుకబడిన కులానికి రిజర్వేషన్ లో పంపిణి న్యాయం జరగడానికి వీలుగా ఎస్సి రిజర్వేషన్లను వర్గీకరించి తీరాల్సిందేనని గురువారం నాడు గౌరవ సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచుడ్ ఆధ్వర్యంలోని ఏడుగురు న్యాయమూర్తుల రాజ్యంగా ధర్మసనం తీర్పు ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామని బొడ్డు ప్రశాంత్ న్యాయవాది అన్నారు. దేశ న్యాయవ్యవస్థలో, సామజిక న్యాయ కల్పనలో ఈ తీర్పు ఒక ముఖ్య గట్టమవుతుంది, ఎస్ సి కులాల్లో విద్య ఉద్యోగ రంగాల్లో పంపిణి న్యాయం కల్పించడానికి ఈ తీర్పు తొలి అడుగు అవుతుంది బావిస్తున్నాం అన్నారు. మాజీ ఉప ముఖ్యమంత్రి ప్రస్తుత మంత్రి దామోదర రాజానర్సింహ నేత్రుత్వంలో, ఎస్సి శాసన సభ్యులు మరియు అడ్వకేట్ జనరల్ బృందాన్ని ఢిల్లీకి పంపించి, సుప్రీం కోర్ట్ న్యాయ కోవిదులతో చర్చించి, సుప్రీం కోర్ట్ లో రాష్ట్ర ప్రభుత్వం తరపున అఫీడవిట్ ఇప్పించి, బలమైన వాదనలు వినిపించే విదంగా కృషి చేసి, మాదిగ, మాదిగ ఉపకులాల వర్గీకరణకు అనుకూలమైనా తీర్పు వచ్చే విదంగా కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, వేములవాడ శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,, రాష్ట్ర ప్రభుత్వంకు కృతజ్ఞతలు తెలిపారు.
అసెంబ్లీ సమావేశాల్లో ఎస్ సి వర్గీకరణ దేశంలోనే అందరికంటే ముందుగా అమలు చేస్తామని, ఇది వరకే జారీ చేసిన ఉద్యోగ నోటిఫికేషన్లను వర్గీకరణ వర్తింప జేయడానికి ప్రత్యేక ఆర్డినేన్స్ తీసుకొచ్చి, మాదిగ, మాదిగ ఉపకులాల సోదరులకు న్యాయం చేసే బాధ్యత తీసుకుంటానని ప్రకటించిన ముఖ్యమంత్రి నిర్ణయం పట్ల హార్షం వ్యక్తం చేశారు.

## స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ ఆగస్టు3/ అక్షరం న్యూస్: ఈనెల5నుండి 9 వ తేదీ వరకు నిర్వహించబడే స్వచ్ఛ దనం- పచ్చ దనం కార్య క్రమాన్నీ వివిధ గ్రామాల కార్య దర్శులు విజయవంతం చేయాలని మండ ల ప్రత్యేకాధికారీ మన్నె ఫభాకర్ తెలిపారు శనివారం పంచాయతీ కార్యదర్శిలు, ఏ ఎ న్ ఎంలువిఓల తో సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ అయా గ్రామాల్లో పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

## డబ్బా పాలు వద్దు తల్లిపాలు శ్రేయస్కరం..



**రాజన్న సిరిసిల్ల/వేములవాడ, ఆగస్టు - 03 (అక్షరం న్యూస్):** తల్లిపాలు అన్నింటికన్నా శ్రేయస్కరమని, పుట్టిన గంటలోపు బిడ్డకు తల్లిపాలు పట్టించాలని, అంగన్వాడి ఉపాధ్యాయులు శనివారం వేములవాడ పట్టణంలోని వివిధ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ముర్రుపాలపై తల్లిపాల వారోత్సవాలు భాగంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి ఉపాధ్యాయులు మాట్లాడుతూ డబ్బా పాలు వద్దు తల్లిపాలు పసి పిల్లల ఎదుగుదలకు శ్రేయస్కరమని మాతృమూర్తులకు సూచించారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. తల్లిపాల ప్రాముఖ్యతను తల్లులకు అవగాహన కల్పించడం జరిగిందని, ముర్రుపాలు ప్రాముఖ్యతను క్షుణ్ణంగా వివరించినట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు ఏ సరస్వతి, ఎస్ మీనాక్షి, ఎం మునెమ్మ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం



**మెదక్, బ్యూరో, హత్నూర, ఆగస్టు, 03( అక్షరం న్యూస్):** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని దౌల్తాబాద్ లో ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు మిట్టపల్లి రాజేశ్వర్ సమావేశంలో మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ అమలు చేయడం సంతోషకరం అదేవిధంగా సంచ ర జాతులను ఎస్టీ వర్గీకరణలో చేర్పించా లి వెంటనే రాష్ట్ర ప్రభుత్వం త్వరలో రిజర్వేషన్ పక్రియ మొదలుపెట్టి ఉద్యోగ నియామకాలు వెంటనే అమలు చేసి నిరుద్యోగులకు ఆదుకోవాలని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు మిట్టపల్లి రాజేశ్వర్ ఒక ప్రకటనలు తెలిపారు.

# స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేస్తాం



**- మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్**

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 03/ అక్షరం న్యూస్ :** స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాలను విజయవంతం చేయడం జరుగుతుం దని మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ కమిషనర్తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ.. ఈ నెల 5 వతేదీ నుంచి 9 వ తేదీ వరకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు అందరూ పాల్గొనేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

